ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -175 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 2 అక్టోబర్ 2025



పాఠకులకు ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు

## విజయ దశమి శుభాకాంక్షలు

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు ..
(పునర్దర్శనం శనివారం )



# కూటమి పాలనలో ప్రతి ఇంటా పండగ

## దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు

- 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం
- ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం
- ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం

విజయనగరం,**అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**
ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. మిగతా 2లో.



## రెపో రేటు 5.5 శాతం యథాతథం

### వడ్డీ రేట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం

- తటస్థ ద్రవ్య విధాన వైఖరికే కట్టుబడిన ద్రవ్య విధాన కమిటీ
- దేశ జీడీపీ వృద్ధి అంచనా 6.8 శాతానికి పెంపు
- ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతానికి తగ్గించిన రిజర్వ్ బ్యాంక్



**ఢిల్లీ అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** సామాన్యులు, రుణ గ్రహీతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్రవ్య విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును ప్రస్తుతం ఉన్న 5.5 శాతంగానే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను వెల్లడించారు. దీంతో ఇప్పట్లో గృహ, వాహన, మిగతా 2లో.

## బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత
- రెండు నెలలు ఆగి ఎన్నికలు పెడితే వచ్చే నష్టమేంటని ప్రశ్న



2లో.



## వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం..

- అదే ఆర్ఎస్ఎస్ మార్గం: ప్రధాని మోదీ
- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ
- 'నేను' నుంచి 'మనం' వైపు నడిపించే సంస్థగా అభివర్ణన
- ఎన్నో కుట్రలు జరిగినా ఎదుర్కొని నిలబడిందని వ్యాఖ్య
- వ్యక్తిత్వ నిర్మాణానికి శాఖలు పవిత్ర వేదికలని కితాబు

**ఢిల్లీ అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనేది కేవలం ఒక సంస్థ కాదని, వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే ఒక మహోన్నత శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'నేను' అనే అహాన్ని వీడి 'మనం' అనే సామూహిక భావన వైపు నడిపించే స్ఫూర్తిదాయక ప్రయాణమే సంఘ్ అని ఆయన అభివర్ణించారు. మిగతా 2లో.



## రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

### వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల,**అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** : శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు.



మిగతా 2లో.




## టెర్రరిస్టులా చూశారు

### టీడీపీది పైశాచిక ఆనందం: మిథున్ రెడ్డి

- 73 రోజులు జైల్లో ఉంచారన్న మిథున్ రెడ్డి
- సీసీ కెమెరాలు పెట్టి వేధించారని మండిపాటు
- తనపై అక్రమ కేసులు పెట్టారన్న మిథున్ రెడ్డి
- జగన్ కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటా
- రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా



2లో.



# రెపో రేటు 5.5 శాతం యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రుణాలపై వడ్డీ రేట్లు (ఈఎంఐలు) తగ్గే అవకాశం కనిపించడం లేదు. ద్రవ్య విధానంపై తటస్థ వైఖరినే కొనసాగించాలని కమిటీ నిర్ణయించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం, అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం మధ్య సమతుల్యత సాధించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గతంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాల పూర్తి ప్రభావం స్పష్టంగా కనిపించే వరకు వేచి చూడటం సమంజసమని భావిస్తున్నాము" అని ఆయన వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటికే 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించామని, ఆ ప్రయోజనాలు ఇంకా ఆర్థిక వ్యవస్థకు పూర్తిగా అందాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు. మరోవైపు, దేశ ఆర్థిక భవిష్యత్తుపై ఆర్బీఐ సానుకూల అంచనాలను ప్రకటించింది. ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడం, జీఎస్టీ రేట్ల కోత వంటి కారణాలతో ద్రవ్యోల్బణం మరింత అదుపులోకి వచ్చిందని గవర్నర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం సగటు అంచనాను గతంలోని 3.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు అంచనాను కూడా ఆర్బీఐ పెంచింది. దేశీయంగా బలమైన గిరాకీ, అనుకూలమైన రుతుపవనాలు, ద్రవ్య విధాన సరళీకరణ వంటి అంశాల నేపథ్యంలో వృద్ధి అంచనాను 6.5 శాతం నుంచి 6.8 శాతానికి పెంచుతున్నట్లు సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ప్రస్తుతం వాణిజ్యపరమైన అంశాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలను కూడా నిశితంగా గమనిస్తున్నామని, అందుకే వడ్డీ రేట్ల విషయంలో వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నామని ఆయన తెలిపారు.

# టెర్రరిస్టులా చూశారు

**అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**

"నన్ను 73 రోజుల పాటు జైల్లో ఉంచారు. ఆ సమయంలో నన్ను ఎవరితోనూ మాట్లాడనివ్వలేదు. సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెట్టారు. విజయవాడ నుంచి నేరుగా పర్యవేక్షించారు. కనీసం జైలు అధికారులు కూడా నాతో మాట్లాడటానికి భయపడ్డారు. ఒక ఉగ్రవాదిని చూసినట్టుగా నన్ను ట్రీట్ చేశారు" అని మిథున్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలు ఇచ్చేంత వరకు తనకు కనీస వసతులు కూడా కల్పించలేదని, తనను కలవడానికి వచ్చిన వారిపై కూడా నిఘా పెట్టారని ఆయన వివరించారు. ఇది ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతీసారి తనను ఇలాగే ఇబ్బందులకు గురిచేస్తోందని, 2014-2019 మధ్య కాలంలో కూడా తనపై అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనులను పక్కనపెట్టి, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కేసుల ద్వారా తన తల్లిదండ్రులను మానసిక వేదనకు గురిచేశారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాను వెనక్కి తగ్గేది లేదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అక్రమ కేసులకు తాను భయపడనని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కు ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటి లక్ష్యం ఒకటేనని, అదే 'జాతికే ప్రథమ స్థానం' అని స్పష్టం చేశారు. ఏ రెండు అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని ఆయన పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణం అనే బలమైన సంకల్పాన్ని తీసుకున్నారని మోదీ గుర్తుచేశారు. ప్రతి పౌరుడిలో దేశం పట్ల బాధ్యత పెరిగినప్పుడే దేశం బలోపేతం అవుతుందని ఆయన విశ్వసించారని తెలిపారు. అందుకే వ్యక్తి వికాసానికి ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. నేటికీ సంఘ్ శాఖల్లో ఈ వ్యక్తిత్వ నిర్మాణ ప్రక్రియ కనిపిస్తుందని, ఇవి శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలకు దోహదపడే పవిత్ర వేదికలని ప్రధాని అన్నారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో డాక్టర్ హెడ్గేవార్ సహా ఎందరో సంఘ్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా సంఘ్ పై అనేక దాడులు, కుట్రలు జరిగాయని ఆయన అన్నారు. సంస్థను అణచివేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, కానీ వాటన్నింటినీ సంఘ్ ఎదుర్కొని నిలబడిందని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా స్వయంసేవకులు ఎన్నడూ ద్వేషానికి ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత

**అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే తమ పోరాటమని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందే వరకు కేవలం రెండు నెలలు ఆగి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు జీవో ఇచ్చి, మరోవైపు తమ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించారని, ఈ విషయం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైందని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామాల్లో లేని సామాజికవర్గాలకు కూడా రిజర్వేషన్లు కేటాయించడం గందరగోళానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను బయటపెడితే రిజర్వేషన్ల కేటాయింపులో స్పష్టత వస్తుందని కవిత సూచించారు.

ఇదే సమయంలో, స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపైనా కవిత తీవ్రంగా స్పందించారు. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించేలా ఈటల మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలు సొంతమా లేక పార్టీవి చెప్పించారా అని నిలదీశారు. ఈ వ్యాఖ్యల పట్ల ఈటల రాజేందర్ బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి గెజిట్ విడుదల చేసిందని ఆరోపించారు. అయితే, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో సీఎం పాల్గొనడాన్ని ఆమె స్వాగతించారు. ఈ సందర్భంగా, తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేయడం గమనార్హం.

# మహానంది పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ




**మహానంది, అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది పోలీస్ స్టేషన్లో దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధాలకు, రికార్డులకు, కంప్యూటర్లకు, వాహనాలకు పూజలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ.. చెడుపై విజయం సాధించడంలో ఆయుధాలు ఎంతో ఉపకరించినందుకు కోసం ఈ పూజను సంప్రదాయ బద్ధంగా పూజారులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది మండల పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, సామరస్యమైన జీవితాన్ని ప్రజలు గడపాలని కోరి మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మౌలాలి, పోలీస్ సిబ్బంది శేఖర్, శేషు, మురళి, ఉసేని, మల్లికార్జున, ఓబులేసు, సలాం భాష, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రతి ఇంటా పండగ





(మొదటి పేజీ తరువాయి)

ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

# రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మాం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**: సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి, **అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. సకల చరాచర జీవరాశులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ నవరాత్రి సందర్భంగా అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నామని తెలిపారు.




రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఇదే విధంగా కొనసాగాలని సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సంక్షేమం, అభివృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలని ఆ దుర్గమ్మను కోరారు. అనునిత్యం పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు, పేదల సేవలో పెన్షన్లు, మహిళామతల్లులకు ఆసరాగా నిలిచే 'దీపం', ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీశక్తి', బిడ్డలను విద్యావంతుల్ని చేసే 'తల్లికి వందనం' రైతుకు అండగా నిలిచే 'అన్నదాత సుఖీభవ', పేదల చేయిపట్టి అభివృద్ధి వైపు నడిపే 'పీ4' విధానం, పారిశ్రామిక ప్రగతితో ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... మరొక్కసారి అందరికీ విజయదశమి శుభాకాంక్షలు సీఎం చంద్రబాబు తెలిపారు.

# అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారు









**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**మహానంది, అక్టోబర్ 01, (రిపబ్లిక్ న్యూస్):-**

మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 10వ రోజు అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారు నిజరూప దర్శనం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించారు. సాయంత్రం అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి దుర్గగా అమ్మవారిని కొలువుదీర్చి వేదపండితులు వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవ, అష్టవిధ మహా మంగళహారతులు వైభవంగా నిర్వహించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారిని ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశేష జన వాహిని నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పూజా దాతలు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్01 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మరియు పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు మరియు ఎగువ ప్రాంతాల నుండి మున్నేరు ప్రవాహం పెరగడం వల్ల, మున్నేరు పంపింగ్ స్కీంను తాత్కాలికంగా నిలిపివేయబడింది.దీంతో పాటు, గుడిమెట్ల సమీపంలోని కృష్ణా నది ద్వారా వచ్చే నీరు ఆకుపచ్చగా మారినందున, బెల్లంకొండ వారిపాలెం %=ఔా% స్కీం ద్వారా పంపబడుతున్న మంచినీటి సరఫరాను కూడా తాత్కాలికంగా నిలిపివేయడమైనది.ప్రస్తుతం, కేవలం కీసర స్కీం నుండి వచ్చే మంచినీటినే పైప్‌లైన్ల ద్వారా మరియు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయబడుతుంది.నీటి సరఫరాలో తాత్కాలిక మార్పులు లేదా అంతరాయాలు ఉన్నట్లయితే, క్రింద ఉన్న వార్డ్ వారీగా బాధ్యత వహిస్తున్న అధికారులను సంప్రదించవచ్చు:



| వార్డు నెంబర్లు | బాధ్యత గల వ్యక్తి పేరు | మొబైల్ నెంబర్ |
|---|---|---|
| 1, 2, 7, 8 | పి.జార్జ్ థామస్ | 6301186747 |
| 3, 4 | వి.లహరిక | 7285940676 |
| 5, 6 | జి.స్వాతి | 9133618442 |
| 9, 10 | యస్.యోగేంద్రసింధియ | 8008916024 |
| 11, 12 | కె.ప్రవీణ్ | 9618143704 |
| 13, 14 | ఐ.పుష్పలత | 6281018851 |
| 15%-%18 | పి.జగదీష్ | 8187817241 |
| 19, 20 | సి.హెచ్.శ్రీలక్ష్మి | 9701154908 |

**ఇతర అత్యవసర సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్:**
9490781856 %-% జె.ఫణి శ్రీనివాసరావు, మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నందిగామ పురపాలక సంఘం.

# దసరా కానుకగా సేవాకారులకు సన్మానం





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా పర్వదినాన్ని పురస్కరిం చుకుని కంచికచర్ల టౌన్ ఓసిక్లబ్ లో ఓ ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. కాకతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి, పరిసర పరిశుభ్రత కోసం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సమాజంలో శాంతి, పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే ఈ సేవాకారులు నిజమైన సేవాధారులు. వారి సేవకు గుర్తింపుగా ఈ చిన్న కానుక అందించడం మాకు గర్వకారణం," అని తెలిపారు.
కాకతీయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసిస్తూ, "సమాజంలో సేవ భావనను పెంపొందించేలా పనిచేస్తున్న ఈ సంస్థ అభినంద నీయమైన పని చేస్తోంది," అంటూ ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), గ్రామ సర్పంచ్, స్థానిక కూటమి నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే బొండా ఉమకు సీపీఐ నేతల ధన్యవాదాలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
గత అసెంబ్లీ సమావేశాలలో ఆటో కార్మికుల సమస్యలను బలంగా ప్రస్తావించిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ను సీపీఐ నేతలు మరియు ఆటో కార్మికుల సంఘాల ప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశం బుధవారం (01-10-2025) ఉదయం 11 గంటలకు, సింగ్నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి. భాస్కరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గూడెల జనార్ధన్, కమ్మిలి శ్రీను, వెంకచ్చి, ప్రసాద్, స్థానిక సీపీఐ నాయకులు గురునాథం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ: "ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కేవలం తాత్కాలిక ఉపశమనం కాకుండా, దీర్ఘకాలిక పరిష్కారాల పట్ల కట్టుబడి ఉంది. జీవో నెంబర్ 21 రద్దు, ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు అంశాలను అసెంబ్లీలో



తప్పనిసరిగా ప్రస్తావిస్తాను. వాహన మిత్ర పథకంలో మిగిలిపోయిన వారికీ మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటాను."ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని, శ్రీశక్తి పథకం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి పథకాలు లక్షలాది మందికి లబ్ధి చేకూర్చాయని తెలిపారు.అయితే, శ్రీశక్తి బస్సు సేవల వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గినదాన్ని ప్రభుత్వం గుర్తించి, తక్షణ ఉపశమనం కోసం రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందించేందుకు నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. ఈ సాయం అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. అలాగే, జీవో నెంబర్ 21 రద్దుచలాన్లను జీరో చేయడం గ్రీన్ టాక్స్ తగ్గింపు (రూ.20,000 నుండి రూ.3,000 కి) వంటి అంశాలపై చర్యలు చేపట్టబడ్డాయని, ఆటో కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆటో ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దోనేపూడి శంకర్ గారు మాట్లాడుతూ: "గత ప్రభుత్వంలోనైనా, ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ఆటో కార్మిక సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఏకైక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. విజయవాడ నగరంలో వేలాది ఆటో కార్మికులు ఉన్నారు, వీరిలో ఎక్కువమంది సెంట్రల్ నియోజకవర్గానికి చెందినవారే. భవిష్యత్తులో కార్మికుల పక్షాన మరింత శ్రద్ధ వహించాలని కోరుతున్నాం."ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే బొండా ఉమ కు ధన్యవాదాలు తెలిపారు.

# బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)**
దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో కలిసి 2 జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించామన్నారు. ఒకటి కర్నూలు కలెక్టరేట్ లో , మరొకటి దేవరగట్టులో నిర్వహించామన్నారు. ఉత్సవాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. 110 సిసి కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసి కెమెరాలకు ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.20 బెడ్ లతో ఒక



తాత్కలిక ఆసుపత్రి కూడా ఏర్పాటు చేశామన్నారు.
ఉత్సవంలో ఎవరైనా గాయాల పాలైతే వారి కొరకు 104, 108 అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేశామన్నారు.
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా డిస్పీ, సిఐలు, ఎస్పైలతో 15 రోజుల నుండి వరుసగా 20 నుండి 30 చుట్టు పక్కల గ్రామాల ప్రజలలో అవగాహన కల్పించేందుకు సంబరంలాగా ప్రశాంతంగా జరుపుకోవాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు.బన్ని ఉత్సవంలో పరిసర గ్రామాల నుండి 1.5 లక్షల మంది పాల్గొంటారన్నారు. ఉత్సవంలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం,విన్యాసాలు చేసే దానికి రాత్రి వేళ కర్రలతో వెళ్ళడంలో కొందరు వ్యక్తులు కావాలనే మనస్పర్ధలు, పాత కక్షలతో కర్రలతో దాడులకు పాల్పడి గాయాలు చేసుకుంటున్నారన్నారు. 200 మంది ట్రబుల్ మాంగర్స్ , నాటుసారా అమ్మే వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. కార్డన్ సెర్చ్ లలో నాటుసారా , 340 రింగుల గల కర్రలు సీజ్ చేశామన్నారు. దేవరగట్టు పరిసర ప్రాంతాలలో 5 చెక్ పోస్టులు ,10 పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. చాలా వరకు గాయాలు కాకుండా చూస్తామన్నారు. బన్ని ఉత్సవం సంబరం లాగా ఆచారించాలని దేవరగట్టు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.బన్ని ఉత్సవం కు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 7 మంది డిఎస్పీలతో పాటు 700 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.ఉత్సవంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు.

# రాష్ట్ర చరిత్రలో మైలురాయి ఘట్టం

**డీఎస్సీ%-%2025 విజేతల ఘన సన్మానం**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గంలో డీఎస్సీ%-%2025లో విజయం సాధించిన 75 మంది అభ్యర్థు లను తొలిసారిగా ఘనంగా సన్మానించిన కార్యక్రమం చరిత్రలో నిలిచే ఘట్టంగా మారింది. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఆయన స్వగృహం లో వైభవంగా జరిగింది. ఎంపికైన ఉపాధ్యాయులు, భాషా పండితులు, ఫిజికల్ డైరెక్టర్లు ఈ వేడుకలో పాల్గొన్నారు.
కార్యక్రమ విశేషాలు:
ఉదయం అల్పాహారంతో ప్రారంభమైన కార్యక్రమం, విజేతల అనుభవాలను పంచుకుంటూ కొనసాగింది.
ప్రతి అభ్యర్థిని వ్యక్తిగతంగా సభలో పిలిపించి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు ఆయన సతీమణి శ్రీదేవి అమ్మాజీ నుదుటిపై తిలకం దిద్ది, దుశ్శాలతో ఘనంగా సత్కరించారు.
మహిళా అభ్యర్థులకు చీరలు, పురుషులకు షర్ట్%-%ప్యాంట్లు బహుమతులుగా అందజేశారు.జీవితాంతం గుర్తుండే గుర్తింపు గా సర్వీస్ రిజిస్టర్‌లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణ గా





నిలిచింది. శాసనసభ్యులు తాతయ్య హృదయభారిత వ్యాఖ్యలు: "అన్ని వృత్తులలో నాకు అత్యంత ప్రీతిపాత్రమైనది ఉపాధ్యాయ వృత్తి. ఒక మంచి ఉపాధ్యాయుడు సమాజాన్ని మారుస్తాడు. మా నియోజక వర్గంలో 75 మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం నా జీవితంలో ఓ గర్వకారణం. మీరు ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచి, విద్యార్థులకు వెలుగునిచ్చే మార్గదర్శకులవ్వాలని ఆశిస్తున్నాను."
శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**విజేతల కృతజ్ఞతాభివ్యక్తి:**
డీఎస్సీ ద్వారా ఉద్యోగావకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అభ్యర్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ విజయానికి వారు అందించిన ప్రోత్సాహమే బలంగా నిలిచింది. మా జీవితాలను మార్చిన ఈ అవకాశానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని అన్నారు.
ఈ కార్యక్రమం జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే కాదు, రాష్ట్ర స్థాయిలోనూ ఒక ఆదర్శంగా నిలుస్తోంది. ఉపాధ్యాయ వృత్తికి ఇంతగొప్ప గౌరవం ఇవ్వడం ద్వారా సమాజం మార్పుకు నాంది పలికినట్లైంది.

# కంచికచర్లలో ఎమ్మెల్యే సౌమ్య ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, అక్టోబర్ 1: (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల పట్టణం పెద్ద బజారు పరిధిలో బుధవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే సౌమ్య, పెన్షన్ ద్వారా వారు ఎదుర్కొంటున్న అవసరా లను తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు సంకల్ప మని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), కూటమి నేతలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా నందిగామలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్నప్రసాద వితరణ**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)** శ్రీ శివ నాగేంద్ర స్వామి వారి దేవాలయం, కృష్ణ బలిజి నగర్, నందిగామలో శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన తృతీయ వార్షికోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె దుర్గా దేవిని దర్శించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదా న్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"శరన్నవరాత్రులు మానవాళికి శక్తి, శాంతి, సద్బుద్ధిని ప్రసాదించే పవిత్ర దినాలు. ఇలాంటి సందర్భాల్లో భక్తులతో కలిసి పూజలు చేయడం, అన్నదానంలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా - ప్రజల భరోసా

**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం 8వ వార్డు, తొర్రగుంటపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ: "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఎన్టీఆర్ భరోసా పథకం కేవలం పెన్షన్ కాదని, ఇది పేదల జీవన స్థితిగతులను మెరుగుపరిచే ఆర్థిక భరోసా. ప్రతి అర్హుడికి ఇంటి దాకా భరోసా చేర్చేలా కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తాం." ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు:మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురంమున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు పట్టణ TDP ప్రధాన కార్యదర్శి మినేని రాధాకృష్ణపట్టణ తెలుగు యువత అధ్యక్షులు వేదులపూరి సైదా నాయకులు చిలుకూరి కార్తీక్, తాళ్లూరి శ్రీను తదితరులుపాల్గొన్నారు.

# మాగల్లు గ్రామంలో వృద్ధులకు అన్నదానం

**దసరా - దీపావళి సందర్భంగా స్ఫూర్తిదాయక కార్యక్రమం**




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలంలోని మాగల్లు గ్రామంలో ఉన్న ఖాసిం అండ్ ఖాసిం వృద్ధాశ్రమంలో దసరా-దీపావళి పర్వదినాలను పురస్కరించుకొని వృద్ధులు, వితంతువులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందిగామ ప్రజాశక్తి విలేఖరి, ఏపీ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకుడు ఆకుల వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కె.లక్ష్మీకుమారి %-% ప్రభాకర్ దంపతుల సౌజన్యంతో, వారి కుమారుడు ఆకుల నాగ సాయి మణికంఠ ద్వారా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. వృద్ధులకు పులిహోర, గారెలు, రవ్వ కేసరి వంటి వంటకాలు వడ్డించి, వారి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమ నిర్వాహకులు డా. హసీనా బేగం, డా.కరీముల్లా తదితరులు హాజరయ్యారు. వృద్ధుల ముఖాలలో సంతృప్తి చూస్తూ, మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

# పోషణ్ ఆహారంపై అవగాహన సదస్సు

## - సూపర్వైజర్ కే నీలమ్మ





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 01, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలో బనవాసి ఐసిడిసి ఆధ్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మహ్ అంగన్వాడి కేంద్రం మొదటి సెంటర్లో గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలు పాల్గొన్నారు ముఖ్యంగా బాలింతలు గర్భిణీ స్త్రీలు గుడ్లు మాంసము పాలు పెరుగు ఆకు కూరగాయలు తీసుకోవాలని ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ మాట్లాడుతూ 8వ రాష్ట్రీయ పోషణ మహ్ అక్టోబర్ 8వ ఈ పోషణ్ మహ్ జరుగుతుందని సూపర్వైజర్ కే నీలమ్మ తెలిపారు సరైన పోషణ ఆహారం తీసుకుంటే గర్భవతులు బాలింతలు ఆహార లోపాన్నిఎదుర్కొనటానికిదోహదపడుతుందన్నారు పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రపాలు పట్టించడం వలన చాలా మంచిదని సూపర్ వైజార్ తెలియజేశారు పిల్లల తల్లులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆహార పదార్థాలు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు అంగన్వాడి సెంటర్లో ముఖ్యమైన ఆహార పదార్థాలు సూచించడం అయినది గర్భవతులు బాలింతల ర్యాలి నిర్వహించి బనవాసి గ్రామంలోని ప్రతి ఒక్కరూ మహిళలు జాగ్రత్తలు పాటించ వలసిందిగా సూచించారు పోషక ఆహారంపై అవగాహన సదస్సు కల్పించామన్నారు అనంతరం తల్లుల ఆరోగ్యం కొరకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వనవాసి గ్రామపంచాయతీ సెక్రటరీ సుభాను అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారి వినోద్ సేల్ టాక్స్ డిపార్ట్మెంట్ నాగరాజు మార్కెట్ యార్డ్ జగతాపి అబ్రహం మండల నాయకులు. కే అయ్యాలప్ప ఎం నాగేష్ అంగనవాడి కార్యకర్తలు ఎం ప్రభావతి కె . రాకేందు. పద్మావతి మరియు మరియు ఆయాలు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**మహానంది,అక్టోబర్1, (రిపబ్లిక్ న్యూస్):**శ్రీశైల నియోజకవర్గం మహానంది మండలంలో స్మార్ట్ కార్డుల పంపిణి కార్యక్రమం జరిగింది. బుధవారం మహానందిలో ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తూ, సూపర్ జిఎస్టి సేవింగ్స్ గురించి ప్రజలకు వివరించుకుంటూ ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతాలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామని, అదేవిధంగా'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని తెలిపారు. పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా,నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు హరినాథ్, లక్ష్మీనారాయణ గౌడ్, సుదర్శన్ రెడ్డి, రాజా,రమణ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.



**పాములపాడు అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొని, సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి చెంచు,గిరిజన గుడాలలో, మరియు ఇతర కాలనీలలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఉదయం ఎర్రగూడూరు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య తో పాటు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్- వై.దానమయ్య, వార్డు మెంబర్లు నెత్తికోప్పుల.జోసెఫ్, మైల.జయమ్మ, బోనపల్లె.ఆనందమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పెన్షన్ల పంపిణీ తనిఖీ



**మహానంది,అక్టోబర్1, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలంలో పెన్షన్ ల కార్యక్రమాన్ని డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై వి శ్రీధర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పెన్షన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుంది పెన్షన్ల పంపిణీ మీద లబ్ధిదారుల యొక్క అభిప్రాయాలని తీసుకోవడము జరిగింది. అందవలసిన మొత్తం పెన్షన్ అందుతుందా లేదా అనే విషయం లబ్ధిదారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా వికలాంగుల పెన్షన్ పల్లె లక్ష్మీదేవి మరియు మంచం మీద నుండి లేవలేని బోయ హుస్సేనమ్మ. మరియు తలారి లక్ష్మీదేవి, సుబ్బమ్మ, లకు ప్రాజెక్టు డైరెక్టర్ చేతుల మీదుగా పెన్షన్ అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఏ పి ఎం తిరుపాల్ రెడ్డి .జిల్లా ఆఫీస్ అడ్మిన్ బోస్ రెడ్డి,జిల్లా పెన్షన్లు అధికారి సుధాకర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్

## - ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 1,( రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం నిత్యవసర ధరలు తగ్గించడంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి స్థానిక ఐదో వార్డ్ పర్యటించడం జరిగింది దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా ఆదా జరుగుతుందో ప్రజలకు వివరించడం జరిగింది అదేవిధంగా వార్డుల్లో ఉన్న సమస్యలను చేనేత మగ్గాలలో నీరు చేరి ఇబ్బంది పడుతున్న వారిని పరామర్శించి ప్రభుత్వం తరపున వారికి అందించవలసిన సహాయాన్ని అధికారులను ఆదేశించడం జరిగింది మరియు నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు అందించడం జరిగింది . చేనేతల కోసం ఏర్పాటు చేస్తున్నటువంటి చేనేత శాల స్థల పరిశలన చేయడం జరిగింది స్థానికులు పడుతున్న ఇబ్బందులను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించిన మన ప్రియతమ నేత బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ పి అమానుల్లా వార్డు అధ్యక్షులు ఈరన్న ప్రధాన కార్యదర్శి కే నాగూర్ భాష యూనిట్ ఇంచార్జ్ ఏ శ్రీనివాసులు మరియు ఐదో వార్డ్ మైనార్టీ అధ్యక్షులు ఉస్మాన్ భాష 130 బూత్ కన్వీనర్ సాధిక్ కమిటీ సభ్యులు నాగరాజు శంకర్ మరియు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రబి సీజన్ ప్రారంభమవుతున్న వేళ సెనగలు ఇతర విత్తనాలు 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 1, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బుధవారం ఓర్వకల్లు మండలంనన్నూరు గ్రామ సచివాలయంలోని అగ్రికల్చర్ అధికారి కి రైతులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల నాయకులు ఎస్ మధుసూదన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు టి మల్లేష్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైన తరుణంలో ప్రభుత్వం రైతులకు 90 శాతం సబ్సిడీతో శనగలు ఇతర విత్తనాలు ఎరువులు అందించాలని అన్నారు ఇప్పటికే రైతులు అధిక వర్షాల వల్ల ఉల్లి పత్తి ఇతర పంటలు దెబ్బతిన్నాయని దానికి తోడు ఉల్లికి మద్దతు ధర రాక రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయారని ప్రభుత్వం 1200 రూపాయలు మద్దతు ధర కల్పిస్తామని చెప్పిన నేటికీ ఏ ఒక్క రైతుకి అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని మరియు రబీ సీజన్ కు తగినన్ని విత్తనాలు ఎరువులు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బొజ్జన్న బషీర్ ,సలాం భాష ,శ్రీనివాసులు, రామాంజనేయులు, హరి తదితరులు పాల్గొన్నారు

## అడవి జంతువులను వేటాడటం నేరం



**మహానంది,అక్టోబర్1, (రిపబ్లిక్ న్యూస్):**అడవి జంతువులను వేటాడటం నేరమని డి ఆర్ ఓ హైమావతి తెలిపారు.బుధవారం అడవిజంతువులు, అడవులను రక్షించుకోవడం ద్వారా కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.మహానంది మండల పరిధిలోని గాజులపల్లి రైల్వేస్టేషన్, మహానంది గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడవి జంతువులను వేటాడటం నేరమన్నారు.అలా ఎవరైనా అడవిజంతువులను వేటాడుతుంటే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యన్ గా ఉంచుతామన్నారు. అలాగే అడవులను రక్షించుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. అడవులను రక్షించుకోవడం ద్వారా పర్యావరణం దెబ్బతినకుండా మంచి వాతావరణం అందుతుందన్నారు. సకాలంలో వర్షాలు పడతాయన్నారు. ఈకార్యక్రమంలోఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాణా ప్రతాప్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఘనంగా ఆయుధాల పూజ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)**దవిజయదశమి పర్వదినం సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలలో ఆయుధాల పూజను వైభవంగా నిర్వహించారు. దసరా సందర్భంగా జరిగే ఆయుధాల పూజకు ఉన్న ప్రత్యేకతను గుర్తుచేసుకుంటూ, వైద్యశాలలోని డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.సిటీ వి ఎస్ , ఆర్థోపెడిక్, న్యూరో సర్జరీ, కార్డియో థొరాసిక్, అనస్థీషియా, ఓటి థియేటర్స్ వంటి కీలక విభాగాలతో పాటు, పలు ఇతర విభాగాలలోనూ శస్త్రచికిత్స పరికరాలు, ఆధునిక వైద్య యంత్రాలు, ఆపరేషన్ థియేటర్లో ఉపయోగించే సాధనాలకు పసుపు, కుంకుమలు అర్పించి, పూజలు జరిపారు. శస్త్రచికిత్సలు చేయడానికి ఉపయోగించే కత్తులు, కత్తెరలు, స్టెరిలైజేషన్ పరికరాలు, ఆధునిక స్కానింగ్ యంత్రాలు, లైఫ్ సేవింగ్ మిషిన్లు అన్నింటిని పవిత్రతకు ప్రతీకగా భావించి సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు అని అన్నారు.మనం వైద్యరంగంలో ఉపయోగించే పరికరాలు కూడా ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధనాలే. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వీటిని పవిత్రంగా భావించి ప్రతి సంవత్సరం పూజలు చేస్తాము. ఈ ఆచారం వైద్య సిబ్బందిలో భక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని మరింత పెంచుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, డాక్టర్ ప్రభాకర రెడ్డి, డా.రామ్ శివ నాయక్, డా.సావిత్రి, డాక్టర్ శ్రీనివాసులు, డా.మంజుల మంజుల బయి, డా.విశాల, డా.ముత్యశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, సహాయక సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుతమ్ముళ్లు బాహా బహి

**మహానంది,అక్టోబర్1, (రిపబ్లిక్ న్యూస్).**పింక్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుతమ్ముళ్లు బాహాబహి గా దాడులు చేసుకున్నారు. బుధవారంశ్రీశైల నియోజక వర్గం మహానంది మండలం, బుక్కాపురం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు అధికారులు పింక్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు పంచాయితీ కార్యాలయం ఎదుట నడి రోడ్డుపై ఒకరి పై ఒకరు దాడులు చేసుకున్నారు. దీనిని చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గ్రామంలో వర్గపోరు ప్రారంభం అయింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఇరువర్గాలుగా ఏర్పడ్డారు. ఏమి చేయాలన్న అధికారులకు తలనొప్పిగా మారింది.ఉదయం పింక్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. కొద్దిసేపటికి బహిరంగంగానే ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో చూసిన వారంతా ముక్కున వేలేసుకున్నారు. అధికారులు చేసేదేమిలేక గమ్మునుండి పోయారు. పింక్షన్ల పంపిణీ వద్ద పంతాలతోనే ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది.

## ముగిసిన ఇంటర్న్షిప్ వృత్తి విద్య శిక్షణ



**అవుకు రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 01** అవుకు పట్టణంలో మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దసరా సెలవుల్లో ఇంటర్న్షిప్ చేశారని ప్రిన్సిపాల్ హేమీమా తెలిపారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఉన్న విద్యార్థులు దసరా సెలవుల్లో సబ్ స్టేషన్, వివిధ ఎలక్ట్రానిక్ షాపుల్లో ఇంటర్న్షిప్ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ ట్రైనర్ నరేంద్ర పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

## -వృద్దులను సన్మానించిన రాయలసీమ శకుంతల





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 1,( రిపబ్లిక్ న్యూస్)**నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తరువాత వృద్ధాప్యానికి వచ్చిన తరువాత తమ తల్లిదండ్రుల ఆలనా పాలనను కుటుంబ సభ్యులు విస్మరిస్తున్నారని రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు, వసతి గృహం నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల అవేదన చెందారు. ప్రపంచ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా బుదువారం కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంపు హౌస్ వద్ద ఉన్న పట్టణ నిరాశ్రయ మహిళా వసతి గృహం లోని వృద్ధులను శకుంతల రాయలసీమ దుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా శకుంతల రాయలసీమ మాట్లాడుతూ తమ పిల్లల ఆదరణ కోల్పోయి అనాథలుగా వసతి గృహంలో ఉంటున్న వృద్దులకు సేవచేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వీరికి ప్రతి ఒక్కరు చేయూత ఇవ్వడతో పాటు, వారిని ఆదుకోవాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఒంటరిగా వదలకుండా వారి బాగోగులు చూస్తూ వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. బిజీ పేరుతో తల్లిదండ్రులను ఆశ్రమల్లో వదిలేస్తూ చేతులు దులుపుకుంటు న్నారని ఆవేదన చెందారు. వృద్ధులపట్ల ప్రభుత్వాలు ప్రత్యేకంగా శ్రద్ధ చూపి వారి సంక్షేమానికి పాటుపడాలని ఆమె సూచించారు.

## వైస్సార్సీపీ బనగానపల్లె టౌన్ ప్రెసిడెంట్ గా అబ్దుల్ ఫైజ్



**బనగానపల్లె రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 01**
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడుగా అబ్దుల్ ఫైజ్ ను బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి నియమించారు. తన మీద నమ్మకంతో బనగానపల్లె పట్టణ అధ్యక్షుడిగా పదవిని అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ తనకు అందించిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగంలో పెన్లెస్ లేబర్ డెలివరీ క్లినిక్ ప్రారంభం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనిక్ విభాగంలో పెన్లెస్ లేబర్ డెలివరీ క్లినిక్ ప్రారంభించారు. ప్రసవ సమయంలో తల్లులకు నొప్పి లేకుండా, మరింత సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రసవం జరగడానికి ఈ క్లినిక్ ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడింది అని అన్నారు.ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పద్ధతుల ద్వారా గర్భిణీ స్త్రీలకు భరోసా కలిగించే విధంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.అదే విధంగా, ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో రోగుల నొప్పి నివారణ కోసం పేన్లెస్ క్లినిక్ కూడా ఉపయోగపడనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, గైనిక్ విభాగపు హెచ్ఓడి, డా.సావిత్రి, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.రామ్ శివ నాయక్, అనస్తీసియా విభాగపు హెచ్ఓడి డా.విశాల, మరియు గైనిక్ విభాగపు వైద్యులు, వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 6 న వాహనములు బహిరంగ వేలం



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1**
కుప్పంలో 6న వాహనాలు బహిరంగ వేలం కుప్పం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ లో కేసుల్లో పట్టబడిన ద్విచక్ర వాహనములను బహిరంగ వేలం వేసినట్టు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు ఉదయం 10:30 నిమిషములు ఎక్సైజ్ కార్యాలయం ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని వేలంలో పాల్గొని వారు 9 గంటలకు ముందస్తు ధరావత్ చెల్లించి టోకెన్ తీసుకోవాలన్నారు

## రాయికల్ పూజలో పాల్గొన్న బిజెపి నాయకురాలు బోగా శ్రావణి



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ సేవా సమితి మరియు అష్టలక్ష్మి దేవాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు. బోగ శ్రావణి పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు మరియు మహిళలు భవానీలు పాల్గొన్నారు

## అల్లీపూర్ పల్లకి సేవ లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారి శావ పల్లకి లో పాల్గొని ప్రారంభించారుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

## ఇసుక ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు



**యాలాల అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
అనుమతులు లేకుండా అక్రమంగా తరిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లలను యాలాల పాసులు సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని బెన్నూరు గ్రామం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక రవాణా ను గుర్తించినట్టు తెలిపారు.ఈ మేరకు టి ఎస్ 34టి బి 2761 మరియు ట్రాలీ ఏపీ 34 ఏ డబ్ల్యూ 6299, అలగే టి ఎస్ 34 ఈ టి ఆర్ 2171,ట్రాలీ టి ఎస్ 34 టి ఆర్ 0030 గల రెండు టాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు

## బషీరాబాద్ లో వైఎంకే నూతన ప్రైవేటు ఆసుపత్రి రేపు ప్రారంభం

**బషీరాబాద్ అక్టోబర్ 01( ప్రజా రిపబ్లిక్ )**
బషీరాబాద్ మండల కేంద్రంలో రేపు వైఎంకే నూతన ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభం అవుతుంది. బషీరాబాద్ మండలం లో ఎంబీబీఎస్ డాక్టర్ లేని కారణం గా ప్రజల ఇబ్బందులను గ్రహించి యువకులు మహేష్ మరియు శివకుమార్ లు 24 గంటలు ఎంబీబీఎస్ డాక్టర్ మరియు మెడికల్ ను అందుబాటులో ఉంచుతూ ఏర్పాటు చేస్తున్నారు. బషీరాబాద్ మండల్ మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి ఆసుపత్రి సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




# రాయికల్ పట్టణ ఆడపడుచుల బతుకమ్మ కొరకు

# నాలుగులక్షల తో పెద్ద చెరువు వద్ద అభివృద్ధి పనులు

## - మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఈరోజు బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న మహిళాలకు రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు, రాయికల్ అంగడి బజార్లో లైటింగ్ చెరువు కట్ట దగ్గర లైటింగ్ చిన్న బల్బులు అలాగే మట్టి పోయించి రోడ్డుని చదును చేశామని దానికి నాలుగు లక్షలు కేటాయించి అభివృద్ధి చేశారని కేవలం బతుకమ్మ కొరకే ఈ నాలుగు లక్షల కేవలం బతుకమ్మ కొరకే ఈ నాలుగు లక్షల ఖర్చు చేస్తున్నామని మనోహర్ గౌడ్ తెలిపారు డబ్బుల జనరల్ ఫండ్స్ నుండి ఇచ్చాము అని ఆయన తెలిపారు

ప్రకృతి కోపం తగ్గేందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్వీకులు బతుకమ్మ పండుగ ఏర్పాటు చేశారని

పసిపాప బోసినవ్వుల రూపం ప్రకృతి. మనసు ప్రశాంతతకి ప్రతిరూపం ప్రకృతి. అలాంటి ప్రకృతికే కోపం వస్తే ఏం జరుగుతుందో అసలు ప్రకృతికి కోపం వచ్చేలా చేసింది ఎవరు?ఎవరు అని అడిగితే ముమ్మాటికీ మనమే! అదే మానవత్వాన్ని చంపుతున్న మనుషులం! మహామనుషులం!ప్రకృతమ్మకి కోపం వస్తే ఏం జరుగుతుందో హెచ్చరిస్తూనే ఉంది. కానీ మనలో చలనం రాలేదని అన్నారు

**ప్రకృతికి నిదర్శనం - బతుకమ్మ :**
ప్రకృతి ఆరాధనగా 'బతుకమ్మ' చేసుకుంటాం. కానీ నూతన అలవాట్లుకు లోబడి, బతుకమ్మ పండుగ అర్థాన్నే మారుస్తున్నాము. ఏ దైవాన్ని అయినా పువ్వులతో



పూజిస్తాము. కానీ పువ్వులనే దేవతలుగా భావించి పూజిస్తాము. అంతటి గొప్ప సంప్రదాయం మనది. కానీ ఆ సంప్రదాయాన్నే మంటకలిపే పనులు చేస్తున్నాము. ఎంతో గొప్ప పరమార్థం ఉన్న బతుకమ్మని, రానురాను అసలు అర్థం లేని, ఒక వినోదపు పండుగలా చేస్తున్నాము. బతుకమ్మ ఆడటం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. పాటలు పాడుతుంటే మెదడు నరాలు సక్రమంగా పనిచేస్తాయి. కంఠం బాగుపడుతుంది. సాహిత్యం, సాంస్కృతి కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. కానీ ఇప్పుడు ఆ పాటలే వినపడట్లేవు. పల్లెతనాన్ని తెలిపే పాటలను పాతరవెట్టి, ప్యాషన్ పాటలకు అలవాటు పడినము.

రామ రామ ఉయ్యాలో రామ శ్రీరామ ఉయ్యాలో.... ఇలాంటి పల్లె పాటల బదులు

రాను బొంబాయికి రాను..... అనే పాటలు రాజ్యమేలుతున్నాయి. అసలు బతుకమ్మకి, బొంబాయి రాను అనటానికి సంబంధం ఎంటో అర్థంకాదు.

బతుకమ్మ ఆడేప్పుడూ నడుము వంచి, గాజుల గలగలా మోతల్లో చప్పట్లు కొట్టుకుంటూ తిరిగితే ఎంతో అందం అలాగే ఎంతో ఆరోగ్యం కూడా. ఇలా ఆడితే మన శరీరానికి యోగలా జరిగి, రక్తప్రసరణ మెరుగవుతుంది. కానీ అలాంటి ఆరోగ్యం మనకెందుకు వద్దు కదా! ఇప్పటికి నాకు అర్థంకాని విషయం ఒకటే. 5 నిమిషాలు నడుము వంచి చప్పట్లు కొట్టలేనివారు, అదే డీజె చప్పుడు రాగానే కళ్ళు తాగిన కోతిలా కుప్పిగంతులు వేస్తారు. అసలు అదేలా సాధ్యం. నిజంగా ఇది విడ్డూరము కాదా! ఆరోగ్యకరమైన విధంగా ఆడమంటే ఎక్కడ లేని నొప్పులు అప్పుడే గుర్తొస్తాయి. కానీ అర్థం లేని డీజే పాటలకి మాత్రం ఎక్కడలేని శక్తి వచ్చి, కాలు ఆపకుండా దుంకుతూనే ఉంటారు.

ఇగో ఇలా మనం ప్రకృతికి విరుద్ధంగా, సంప్రదాయనికి విరుద్ధంగా చేస్తున్నాము కాబట్టే ప్రకృతికి కోపం వస్తుంది. భగ భగ మండిపోతున్నా తన హృదయం నుంచి వర్షాన్ని హెచ్చరికగా పంపుతుంది.





కానీ మనకి అర్థంకాదే!
చినుకమ్మ వాన చినుకమ్మ నేల చిన్నబోయె చూడూ బతుకమ్మ మేఘాల దాగుండి పోకమ్మా అని పాడాల్సింది.... కానీ ఇప్పుడూ
చినుకమ్మ వాన చినుకమ్మ నేల పొంగిపోయె చూడు బతుకమ్మ చాలమ్మ ఇగ చాలమ్మ నువ్వు మేఘాల్లో దాగుండలమ్మా......
అని పాడుకునే దుస్థితికి వచ్చాము.

మన ఆగడాలను భరించలేక, ఆదిలోనే హంసపాదు అన్నట్లు, సద్దుల బతుకమ్మ వరకూ తన ఆక్రోశాన్ని ఆపుకోలేని ఆ గంగమ్మతల్లి, ఎంగిలిపూల నాడే బతుకమ్మని తన ఒడిలోకి చేర్చుకుంటుంది.

ఇంత జరుగుతూన్న మనలోని మూర?త్వానికి అడ్డుకట్ట వేయకుంటే, మానవ మనుగడకే ముప్పు తప్పదని పూర్వికులు చెప్పుతుంటారు

## జగిత్యాల్ జిల్లాలో స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి -జిల్లా కలెక్టర్ బిసత్యప్రసాద్

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 1, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ప్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు ఏదైనా ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ. చ తప్పకుండ పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు మరియు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పొన్న వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

**కోరుట్ల టౌన్, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తేదీ 22 09 నుండి తేదీ 02 10 అక్టోబర్ నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. పొన్న వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేయగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు, చౌటుకూరి అంజయ్య, చిలుక గంగాధర్, భూమయ్య, మహేష్, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## వత్సవాయి మండలంలో వడ్డంపూడి సాయిరాం కొత్త CNG Z Max ఆటో ప్రారంభం

### - టీడీపీ నేతలు శుభాకాంక్షలు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం, దేచుపాలెం గ్రామానికి చెందిన వడ్డంపూడి సాయిరాం ఇటీవల కొత్త CNG Z Max ఆటోనుప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, KDCC బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఆటోను ప్రారంభించి సాయిరాంకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ, యువత ఉపాధి కోసం చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం అన్నారు. యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా సాయిరాం తీసుకున్న ఈ అడుగు ప్రేరణ కలిగించాలన్నారు.కార్యక్రమంలో షేక్ అలీ, కోట ప్రభు జీ, అన్నేపాగ పవన్ కార్తీక్, అన్నేపాగ కిషోర్ బాబు తదిత రులు పాల్గొని సాయిరాంకి అభినందనలు తెలిపారు.

## దుర్గమ్మ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శకునాల గ్రామస్తులు







**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 1, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో అమ్మవారు దుర్గమ్మ 10 రోజున భక్తులకు రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శకునాల గ్రామంలో కొత్త బిల్డింగ్ వాటర్ ట్యాంక్ దగ్గర దుర్గమ్మవిగ్రహం పెట్టి బుధవారానికి 10 రోజులు ప్రతిరోజు అమ్మవారి దగ్గర భజన కార్యక్రమం నిర్వహిస్తారు బుధవారానికి పది రోజులు అయినందున భక్తులకు భోజన కార్యక్రమం నిర్వహించారు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ జీఎస్టీతో సూపర్ సేవింగ్స్

## జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)** రైతులకు మరియు వ్యవసాయ రంగానికి సూపర్ జీఎస్టీ పాలసీ వల్ల గణనీయమైన లాభాలు లభిస్తున్నాయని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం నున్నలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ"లో ఆమె పాల్గొని, జీఎస్టీ 2.0 సంస్కరణలపై సమగ్ర అవగాహన కల్పించారు.ముఖ్యాంశాలు:కొత్త జీఎస్టీ విధానంతో వ్యవసాయ రంగానికి నూతన ఉత్సాహం. వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, విత్తనాలు, ఎరువులపై కేవలం 5% జీఎస్టీ మాత్రమే అమలులో ఉంది. బిందు సేద్యానికి ప్రోత్సాహకాలు %-% రైతులకు వివిధ పంటలలో ప్రత్యక్ష ప్రయోజనాలు. ఈ సంస్కరణ లు రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. జనతా సేకరణలో భాగంగా, స్థానిక రైతులు, వ్యవసాయ కార్మికులు భారీగా హాజరయ్యారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రైతులకు జీఎస్టీ సదుపాయాలపై వివరాలు అందించారు.

## నందిగామ పదవ వార్డులో దసరా శరన్నవరాత్రుల వైభవం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్1 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం పదవ వార్డు లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, విశేషంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ దేవి మండపాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమా నికి హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి అర్పించిన హోమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొనడం భక్తుల్లో ఉత్సాహం నింపింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: "శరన్నవరాత్రులు భక్తికి ప్రతీకలు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నాను. లక్ష్మీ గణపతి హోమం ద్వారా సకల జనుల జీవితాల్లో సుఖశాంతులు నెలవాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండపంలో ఏర్పాటు చేసిన అలంకరణలు, ధార్మిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.

## మెదక్ జిల్లా ప్రజలకు అధికారులకు కుటుంబ సభ్యులందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు : మెదక్ జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1( రిపబ్లిక్ న్యూస్)** అమ్మవారి చల్లని దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి. అక్టోబర్ 2 విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా సందర్భంగా కలెక్టర్లు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ అన్నారు. జగన్మాత ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వివరించారు.

## నర్సాపూర్ పట్టణంలో దుర్గామాత దర్శనం చేసుకున్న
# మాజీ జెడ్పి చైర్పర్సన్ మురళి యాదవ్



**నర్సాపూర్ అక్టోబర్ 1( రిపబ్లిక్ న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో హిందు వాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా మాత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ గారు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.....ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ గారు, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ గారు, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్ గారు, శ్రీశైలం యాదవ్ గారు, గోపి గారు, రవి కిరణ్ గారు, మేఘరాజ్ గారు, క్రాంతి యాదవ్ గారు, లక్ష్మణ్ యాదవ్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు....

## నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
### - బి ఆర్ఎస్ యువనాయకుడు రాజయ్య



**అక్టోబర్ 1( రిపబ్లిక్ న్యూస్) అందోల్**
అందోల్ నియోజకవర్గం ప్రజకు విజయదశమి శుభాకాంక్షలు నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గ్రామాలలో కులమతాలకు అతీతంగా జమ్మి చెట్టుకు జమ్మి ఆకు తెంపుకొని ఇంట్లో పెద్దల ఆశీర్వాదాలు తీసుకొని స్నేహ సభావంతో కలిసి మెలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అలాయ్ బలై తీసుకుంటూ నియోజకవర్గంలో ఉన్న ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకుంటున్నా

## వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ లక్ష్మీనారాయణ హెూమం
### -ఆంజనేయ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు




**కోరుట్ల టౌన్, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ అర్చకులు బిర్నంది నర్సింహాచారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ హెూమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా ఆంజనేయ వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## శమీ పూజ, సాయిబాబా పుణ్యతిథి
# ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, అక్టోబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, సాయిబాబా ఆలయాలు, శమీ పూజ నిర్వహించే జంబి గద్దె ప్రాంతాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ జువ్వాడి కృష్ణారావు బుధవారం సందర్శించారు. విజయదశమి సందర్భంగా నిర్వహించే ఉత్సవ ఏర్పాట్లను కృష్ణారావు పర్యవేక్షించారు. అనంతరం కోరుట్ల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 03,వ తేదీన పుణ్యతిథి సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఎత్తిరాజాం నర్సయ్య, పుప్పాల ప్రభాకర్, భూమారెడ్డి, ఆడేపు మధు, ఎంబేరి నాగభూషణం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో
# ఘనంగా దుర్గాష్టమి వేడుకలు.

**సతీ సమేతంగా పూజల్లో పాల్గొన్న హాస్పిటల్ చైర్మన్ వర్త్య విట్టల్ నాయక్.**

**-దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి..వర్త్య విట్టల్ నాయక్.**




**తాండూరు, అక్టోబర్ 1: (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం శాంతినగర్ లోని వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం దుర్గాష్టమి సందర్భంగా హాస్పిటల్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక గ్రూప్ ఆఫ్ చైర్మన్ తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వర్త్య విటల్ నాయక్ సతీమణి కిష్టమ్మ (కోకట్ హెచ్ఎం) ఆసుపత్రిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరి పై ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు, ఆసుపత్రికి వచ్చే వారందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. గత పది రోజులుగా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు



హిందూ బంధువులు అందరూ ఎంతో భక్తిశ్రద్ధల జరుపుకున్నట్లుగా విజయదశమి పండుగను కూడా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న
# పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నేత





**సంగారెడ్డి జిల్లా స్టాఫర్,అక్టోబర్ 02రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ మండలం లోని ఉత్లూర్ గ్రామం లో గల శ్రీ భవాని మాత అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతి సంవత్సరం%శీ%గా భక్తి శ్రద్ధలతో శ్రీ భవాని అమ్మవారిని ఈ సంవత్సరం కూడా ప్రతిష్ఠించిన సందర్భంగా శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మహాశక్తి రూపమైన దుర్గ దేవి( మహా గౌరీ) అమ్మవారి అలంకరణ రూపంలో కొలువుదీరిన శ్రీ దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారికి భవాని మాత కమిటీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ %డ% శివాజీ యూత్ అసోసియేషన్ మరియు గ్రామ పెద్దలు శాలువా కప్పి సన్మానం చెసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు నీరుడి సతీష్. నిరుడి విట్టల్. గోపాల్ గౌడ్.. రాజు గంగారం. శంభు సాయిలు. మోకిలా రాజు. రికుల జగన్. కుమార్ రమేష్. పుట్ట శంకర్. కట్ట శంకర్ యూత్ కాంగ్రెస్ డిస్టిక్ కార్యదర్శి మెదక్. తదితర ముఖ్య నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా
# జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..



**సంగారెడ్డి జిల్లా స్టాఫర్,అక్టోబర్ 02రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పీ మాట్లాడుతూ తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్, లొకేషన్ లను సందర్శించి, పరిస్థితులను సమీక్షించాలి..
చెడు నడత గలిగిన, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని బౌండ్ ఓవర్ చేయాలి..
ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేదు.
ఎన్నికల వేల ప్రజలలో నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపడంలో పోలీసులు కీలక పాత్ర వహించాలి.
జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్థానిక సంస్థలకు ఎన్నికలకు నోటిఫికేషన్



రావడంతో తేది: 01.10.2025 నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహణే లక్ష్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా యుతంగా వ్యవహరించాలని అన్నారు.
ఎస్.హెచ్.ఓ లు, తమ ఏరియాలో గల అన్ని పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్స్, లను సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెటకుండా అన్నిరకాల ఏర్పాట్లను చేయించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తు బౌండ్ ఓవర్ చేయాలని, ఎన్నికలను ప్రభావిత చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారి తమ కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాద్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, యువతకు క్రికెట్ కిట్ లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై యం.సి.సి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్స్పెక్టర్స్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

## కుప్పం,వైఎస్సార్సీపి యువ నాయకులు కిరణ్ కృష్ణ రాజంపేట ఎంపీ మిథన్ రెడ్డి మర్యాదపూర్వంగా కలవడం జరిగినది



**పీలేరు రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1**
ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారుమీరు కేసులు పెట్టిన ఇంకొకటి పెట్టినా లేకపోతే ఎన్ని రకాలు గా కేసులు పెట్టిన మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు కచ్చితంగా ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతామని తెలియజేస్తున్నాము ఎక్కడా కూడా వైయస్సార్ పార్టీ కార్యకర్తలుగాని లేకపోతే నాయకులు గానీ ఎక్కడా గానీ అధైర్య పడే పరిస్థితి ఉండదని కుప్పం యువ నాయకులు కిరణ్ కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపిన వాటన్నిటిని భయపడకుండా వాటిని తట్టుకొని మిథున్ రెడ్డి బయటకు రావడం జరిగింది అన్నారు. ఇది ఇలా ఉండగా ఈ కూటమి ప్రభుత్వం హయమంలో ఉండగానే మిథున్ రెడ్డి యొక్క రాకతో ఘనంగా స్వాగతం పలుకుతున్న జరగరాని నేరాలపై ఆధారులేని కేసు నమోదు చేసిన కూటమి ప్రభుత్వంపై న్యాయమే విజయం సాధించింది అని కుప్పం వైయస్సార్ పార్టీ యువ నాయకులు కృష్ణ కిరణ్ పేర్కొన్నారు రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి బెయిల్ పై విడుదల కావడంపై ఆయన హర్ష వ్యక్తం చేశారు హామీలు అమలకు ప్రాధ్యానత కల్పించని కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మార్పించేందుకు వైయస్సార్సీపి నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు ఇబ్బందులు గురిచేస్తున్నారు ఆయన పండిపడ్డారు ఎవరైనా తప్పుడు కేసులు పెట్టిన అంతిమం విజయం సాధ్యానికి అన్నారు

## ఘోరం రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 02రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
కల్హేర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ఖేడ్ ఆర్టీసీ డ్రైవర్ వీరయ్య బుధవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండు రోజుల క్రితం బైక్పై హైదరాబాద్కు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందినట్లు తెలిపారు. వీరయ్య మృతి పట్ల ఖేడ్ ఆర్టీసీ డిపో డీఎం మల్లేశం, తోటి ఉద్యోగులు సంతాపం తెలిపారు.



ఉమా నగర్ లో పసుపు కొమ్ముల అలంకరణలో రేణుక ఎల్లమ్మ



సూర్య నగర్ 80 ఫీట్ రోడ్ లో శ్రీ మహాలక్ష్మి అలంకరణలో శ్రీశ్రీశ్రీ మల్లాలమ్మ



పాతూరులో వజ్రాల అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి



శివకోటి శ్రీపీఠం లో మహిషాసురమర్ధిని విశేష అలంకరణలో శివకామేశ్వరి అమ్మవారు

# జగన్మాత శోభితం తన్మయ మోక్షం

**అనంతపురం సాంస్కృతికం, అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో పది రోజులుగా వైభవోపేతంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతి దేవాలయాలలో అమ్మవారు భిన్న రూపాలలో ప్రత్యేక అలంకరణ శోభతో విరాజిల్లుతున్నారు. ప్రతి దేవాలయం వద్ద భక్తులు అమ్మవారిని దర్శించేందుకు బారులు తీరారు. పట్టు వస్త్రాల అలంకరణ, విశేష పూజలు, కుంకుమార్చనలు సహస్ర పారాయణలతో నగరంలోని దేవాలయాలలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగ్గురమ్మల మూలపుటమ్మలను భక్తిశ్రద్ధలతో ఆరాధించే పుణ్యదినాలే శరన్నవరాత్రులు. ఎల్లప్పుడూ మనల్ని సంరక్షించే అమ్మవారిని ప్రత్యేకంగా పూజించే శుభ సమయమిది. అహంకారంతో విర్రవీగిన మహిషాసురుని సంహరించి సమస్త లోకాలకు సుఖసంతోషాలను చేకూర్చిన శక్తికి యథాశక్తి కృతజ్ఞతలను తెలియజేసే సందర్భమిది. ఆ జగన్మాతను మనసారా శరణువేడే తరుణమిది. అందులో భాగంగానే నగరంలో వివిధ దేవాలయాలలో అమ్మవార్లు వివిధ అలంకరణలో కొలువై ఉన్నారు.

**ఉమా నగర్ :** శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆలయంలోని అమ్మవారకి ప్రత్యేక పూజలు చేసి పసుపు కొమ్మల అలంకరణలో రేణుక ఎల్లమ్మ అమ్మవారిని విశేషంగా అలంకరించారు.

**సూర్య నగర్ :** 80 అడుగుల రోడ్డులో బంగారు పతిమపై కూర్చున్న మల్లాలమ్మని పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకము కుంకుమార్చన చేశారు. మహోత్సవం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

**పాతూరు:** వాసవి కన్యకా పరమేశ్వరి దివ్య స్వరూపంతో కొలువుతీరిన దేవతామూర్తులను భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించుకుని ఆధ్యాత్మిక తన్మయత్నం పొందారు. వజ్రాల అలంకరణలో కన్యకా పరమేశ్వరి కి విశేష పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సహస్ర పారాయణం నిర్వహించారు.

నగరంలోని బెంగళూరు రోడ్డులో శివకోటి శ్రీపీఠం లో మహిషాసురమర్ధిని విశేష అలంకరణలో శివకామేశ్వరి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి ఆరాధన, శ్రీ లలితా సహస్రనామం, పారాయణాలు జరిపి మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహింపజేశారు.

**కొత్తూరు:** అమ్మవారిని భారీ పూల మాలలతో అలంకరించి, పట్టు వస్త్రాలు, ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ చేసి ఆకట్టుకున్నారు. కొత్తూరు అమ్మవారి శాలలో మహిషాసుర వర్ధిని అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ని భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు.



కొత్తూరు అమ్మవారి శాలలో మహిషాసుర వర్ధిని అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

# నమోస్తుతే ... శక్తి స్వరూపిణి ...





**అనంతపురం సాంస్కృతికం, అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో శరన్నవరాత్రులు కన్నుల పండుగగా జరిగాయి. శరన్నవరాత్రి శోభతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి దివ్య స్వరూపంతో కొలువుదీరిన దేవతా మూర్తిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ఆధ్యాత్మిక తన్మయత్నం పొందారు. విశేష పూజలు , చండీయాగాలు నిర్వహించారు. అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 10వ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఉదయం ఘనంగా నిర్వహించిన చండీ హోమంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ జె. ఎల్. మురళీధర్ సతి సమేతంగా పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అందులో భాగంగానే బుధవారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్.మురళీధర్ నేతృత్వంలో



పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 10 వ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం అమ్మవారి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ రాజు మడకశిర శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, ఏం.కేశవరెడ్డి, ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ , నెట్టం వెంకటేష్,డీసీఎంఎస్ చైర్మన్, భవాని రవికుమార్, స్వచ్ఛఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ముఖ్యఅతిథిగా మడకశిర శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడం అందులో నన్ను కూడా భాగస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలిపారు. రాష్ట్రంలోని

ఏ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడిన వారు అవుతున్నారన్నారు. అనంతపురంలో జాతీయ బ్యాంకులు, కార్పొరేట్ బ్యాంకులు ఎన్ని ఉన్నా అర్బన్ బ్యాంకుకు సాటి రావని, నీతి నిజాయితీ నిబద్ధత ఉన్న. చదువుకున్న వ్యక్తిని బ్యాంక్ చైర్మన్ గా ఎన్నుకోవడం, విద్యావంతులైన







అనుభవజ్ఞులైన ,పాలకవర్గం వస్తే ఎలా ఉంటుందో అభివృద్ధి అనేది చేసి చూపించారని కితాబునిచ్చారు. వీరందరూ ప్రజలకు వీలైనంత ఇంకా ఎక్కువ సేవ చేయాలనీ తెలియజేశారు. 22 వేల మంది పేద ,మధ్య తరగతి కుటుంబాలకు లోనింగ్ చేయడం ఆషామాషీ కాదన్నారు. చెప్పులు కుట్టేవారినుంచి, తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసే వారికీ, కూరగాయల, పండ్ల వ్యాపారులకు, చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ రుణాలు ఇచ్చి అధిక వడ్డీ వ్యాపారుల నుంచి రక్షిస్తున్నారని అభినందిచారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఓ విజయభాస్కర్ ,బ్రాంచ్ మేనేజర్లు ,మరియు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్ ,గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్, వడ్డే వేంకటాద్రి ,చింతా భాస్కర్, రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా పింఛన్లు అందజేత

## -అవకతవకలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు ఇస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** వేగం, పారదర్శకత, చిత్తశుద్ధి ఈ మూడు కలిపితే ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు అని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన ఉదయం నుంచి ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేశారు. సాయి నగర్, నాయక్ నగర్, బుడ్డప్ప నగర్లలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బుడ్డప్ప నగర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఇరువురు లబ్ధిదారులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నారా.. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అన్న అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో 22 కోట్ల 75 లక్షల రూపాయల పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకే 52 శాతం పంపిణీ పూర్తి చేశామన్నారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పటికీ పింఛన్ల పంపిణీకి మూడు



రోజులు పట్టేదన్నారు. కానీ ఇవాళ మూడు, నాలుగు గంటల్లోనే మొత్తం పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది చంద్రబాబు ఆలోచన తీరుకు నిదర్శనమన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా పింఛన్లు అర్హతలు లేని వారు తీసుకున్నారని విమర్శలు చేశారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇవాళ కూడా 304 కొత్త పింఛన్లు ఇచ్చామన్నారు. రేషన్, పింఛన్లు పంపిణీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజల నుంచి దీనిపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రూ. 2లక్షల 79వేల మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పంపిణీలో ఎక్కడా అక్రమాలకు అవకతవకలకు తావు లేదన్నారు. సాయంత్రం 6 గంటలకు మొత్తం 99శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, నగర పాలకు సంస్థ డీఈ నరసింహ, అర్బన్ తహసిల్దారు హరికుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లాపల్లవి, సింగవరం రవి, మణికంఠ బాబు, బళ్లారి గోపాల్, జాఫర్, నారాయణస్వామి యాదవ్, పూల భాష, గురు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

## -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, అక్టోబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని బుక్కపట్నం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. బుధవారం మండల కేంద్రంలో పల్లె ఉమా జ్ఞాపకార్థం మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ నేటి తరం యువత విద్యతోపాటు క్రీడలలో రాణించి గ్రామీణ క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. రెండు రోజులపాటు 20 జట్లతో ఈ కబడ్డీ పోటీలు జరుగుతున్నాయని తెలియజేశారు. ఇందులో గెలుపొందిన మొదటి జట్టుకు రూ. 20 వేల రూపాయలు. రెండవ జట్టుకి రూ.10 వేల రూపాయలు బహుమతిగా అందజేయనున్నారని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కబడ్డీ ఆడి యువతను ఉత్తేజ పరిచారు. అనంతరం ఆయన క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, గెలుపోటములు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. యువత క్రీడలతో పాటు చదువులలో కూడా రాణించి గ్రామీణ క్రీడల పట్ల మక్కువ ప్రదర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, మారుతి, సీనియర్ నాయకులు గంగాధర్, వెంకటరాముడు, రాష్ట్ర లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ యశోదమ్మ, నియోజకవర్గ తెలుగు మహిళ లావణ్య, టౌన్ కన్వీనర్ చెన్న కేసులు, కూటమి పార్టీల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని గా అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి అక్టోబరు 01 రిపబ్లిక్ న్యూస్** అమ్మలగన్న అమ్మ బోయకొండ గంగమ్మ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకల ఆధ్వర్యంలో విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు.తిరుపతి వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, పుంగనూరు వెంకటరమణ, గంగిరెడ్డి ,శాంతమ్మ ,రెడ్డప్ప, శంకరమ్మ, ముఖేష్ ,శిల్ప మాదంవారి పల్లి కి చెందిన వెంకటనారాయణ, రత్నములు అలంకరణకు ఉభయ దారులుగా వ్యవహరించారు. యాగశాలలో జరిగిన వివిధ ఉపమాలలో ఉభయ దారుల ఆధ్వర్యంలో చేయించి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పూర్ణాహుతి గావించారు.అనంతరం ఉభయ దారులకు అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అర్చక అధికారి సిబ్బంది సేవలు అందించారు.



# దుర్గాదేవిగా అవతరించిన నాంచారమ్మ



**చౌడేపల్లి అక్టోబరు 01 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలోని నాంచారమ్మ దుర్గాదేవిగా అవతరించారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము దుర్గాదేవి అలంకరణ నిర్వహించారు .విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయ దారులు పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# మహిషాసుర మర్దిని గా వైష్ణవి దేవి

**చౌడేపల్లి అక్టోబర్ 01 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంబు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల లలో పదవ రోజున 'మహిషశురా మర్ధిని' అలంకారం లో దర్శనం ఇచ్చిన వైష్ణవి దేవి ఈ రోజు ఉభయ దారులుగా చింతమాకులపల్లి కు చెందిన వెంకట్ రమణ, రమాదేవి ,మేలింగ్ దొడ్డికి చెందిన శ్రీరాముల రెడ్డి, కాంతమ్మ ,తిరువని పల్లికి చెందిన మునిరాజా, ప్రమీల, బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి ,బెంగళూరుకు చెందిన రమేష్, లక్ష్మి, బెంగళూరుకు చిన్నా రెడ్డప్పరెడ్డి ,రతీదేవి , ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా ట్రై సైకిళ్ల పంపిణీ

## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పరిధిలోని అయ్యలూరు మెట్ట వద్ద గల నవ జీవన్ స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి విడతగా 320 మంది కి ట్రై సైకిళ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు పార్లమెంట్ స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఏఎల్ఐఎంసిఓ ఆధ్వర్యంలో ఆర్‌విఐ పథకంలో పేర్లు నమోదు చేసుకున్న 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన కార్యక్రమం అని చెప్పారు. నన్ను ఒక ఎంపీగా కాకుండా తమ కూతురుగా భావించి వృద్ధులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వయసులో వృద్ధులు కేవలం ప్రేమ ఆప్యాయత సహకారాన్ని మాత్రం కొరతారని వేరే ఆశించరని ఆమె వ్యాఖ్యానించారు. వృద్ధులకు వారి కుటుంబ సభ్యులు పూర్తి సహకారాన్ని అందించాలని వారికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని విజ్ఞప్తి చేశారు.

# పేద దివ్యాంగునికి వీల్ చైర్ అందచేసిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):** పక్షవాతంతో మంచానికే పరిమితమైన రామయ్య అనే వృద్ధునికి చక్రాల కుర్చీ అవసరం వున్నదని తెలపడంతో,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున అతని సోదరుడు లక్ష్మయ్య గురుస్వామికి చక్రాల కుర్చీ అందచేశారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగులకు సహకారం సంఘం తరపున, లయన్స్ క్లబ్, ఐఎంఏ, మరియు ఇతర దాతల సహకారంతో నిరంతరం కొనసాగిస్తామన్నారు.అవసరమున్న దివ్యాంగులు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్యతో పాటు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు తోట శ్రీనివాస్, రామయ్య, మురళీధర్ పాల్గొన్నారు.

# మత్స్య శాఖ ఆధ్వర్యంలో జి.ఎస్.టి పై అవగాహన









**నంద్యాల, అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** సూపర్ జీఎస్టి – సూపర్ సేవింగ్స్ పై మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య రంగంలో ఉన్నవారికి బుధవారం వెలుగోడు మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయ ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్య శాఖ అధికారి హీరా నాయక్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, భరత్ లాల్ నాయక్, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్, విజయ రాజు, మత్స్య సహాయ పర్యవేక్షకులు, వాణిజ్య పనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి హీర నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టిని నాలుగు స్లాబ్‌ల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. దీనితో సామాన్య ప్రజలకి ఊరట లభించిందని, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం "రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట" గా నిలుస్తుందని చెప్పారు. జీఎస్టీ తగ్గుదలతో మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించిందని అన్నారు. 12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గుదలతో ప్రపంచ విపణిలో తమ ఉత్పత్తులు పోటీ పడే అవకాశాలు పెరుగుతాయని, విలువ ఆధారిత ఉత్పాదకాలు చేపట్టవచ్చని అన్నారు. ఆక్వా రంగంలో సుస్థిరత సాధించుటకు మంచి అవకాశం ఉందని తెలిపారు. శుద్ధి చేసిన, ప్రిజర్వ్ చేసిన ఉత్పాదకాలకు కూడా జిఎస్టి తగ్గుదల వర్తిస్తుందన్నారు. రైతు ఆదాయం పెరుగుటకు దోహదం చేస్తుందని అన్నారు. సముద్ర ఉత్పాదకాలకు మరింత భూతం ఇస్తుందని చెప్పారు. చేప నూనెలు 12 నుండి 5 శాతంకు, ఆక్వాకల్చర్ కు అవసరమైన వస్తువులపై 12, 18 శాతం నుండి 5 శాతంకు, చేపల వేట పరికరాలపై 12 నుండి 5 శాతంకు, చెరువులలో ఉపయోగించే రసాయనాలు 12, 18 శాతం నుండి 5 శాతంకు, కంపోస్టింగ్ యంత్రాలు 12 నుండి 5 శాతంకు, ఆహార శుద్ధిలో జాబ్ వర్క్ సేవలను 12 నుండి 5 శాతంకు తగ్గిందని చెప్పారు. దేశ మత్స్య, ఆక్వాకల్చర్ రంగ ఆహారం, పోషక భద్రత, రైతు ఆదాయాలు, గ్రామీణ జీవనోపాధి, ఎగుమతులకు గణనీయంగా దోహదపడుతుందని ఈ సంస్కరణల వలన చేపల రైతులు, ఆక్వాకల్చరిస్టులు, చిన్న తరహా మత్స్యకారులకు లబ్ది చేకూరుతుందని హీరా నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పనుల శాఖ తరపున ఎ.సి.టి.ఓ అబ్దుల్ రషీద్, వారి సిబ్బంది రఘురామిరెడ్డి, సురేష్, మండల పరిషద్ అభివృద్ధి అధికారి, తహసీల్దార్, జడ్పిటిసి కోఆప్షన్ నెంబర్ అయినటువంటి ఇలియాస్ ఖాన్, వెలుగోడు జలాశయ మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయడం జరిగినది.

# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ.

**కర్నూలు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెల్పిన.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్.**

**దుర్గా దేవికి, పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన. జిల్లా ఎస్పీ దంపతులు.**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)** జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ గారులు బుధవారం విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్బంగా ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు.
పోలీసు ఆయుధాగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అందరికి విజయం చేకూర్చాలని , సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ గారులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు , ఆర్ ఐలు , ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నీలి వర్ణంతో తళుక్కునే మెరిసే పాలపిట్టకు ఎన్నో ప్రాముఖ్యతలు

### దసరా రోజు కనిపిస్తే శుభప్రదం

**కర్నూలు బ్యూరో, సెప్టెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్):** పాలపిట్టను ఇండియన్ రోలర్, నీలకంఠ పక్షి ఇలా ప్రాంతాన్ని బట్టి వివిధ పేర్లతో కూడా పిలుస్తారు. విజయదశమి రోజున ఉదయం వేళ కానీ, సాయంత్రం పూట కానీ లేదా ఏ సమయంలోనైనా పాలపిట్ట కనిపిస్తే అదృష్టంగా భావిస్తారు.
హిందువుల ముఖ్యమైన పండగల్లో దసరా పండగ ఒకటి. ఈ రోజున పాలపిట్టను చూడటం అనాది కాలం నుంచి ఒక అనవాయితీగా వస్తుంది. పాలపిట్టను ఇండియన్ రోలర్, నీలకంఠ పక్షి ఇలా ప్రాంతాన్ని బట్టి వివిధ పేర్లతో పిలుస్తారు. విజయదశమి రోజున ఉదయం వేళ కానీ, సాయంత్రం పూట కానీ ఏ సమయంలోనైనా పాలపిట్ట కనిపిస్తే అదొక అదృష్టంగా భావిస్తారు. దీనివల్ల రాబోయే కాలంలో అన్నీ శుభాలే జరుగుతాయని చాలా మంది బలంగా నమ్ముతారు. దసరాను అతిపెద్ద పండుగగా జరుపుకునే తెలంగాణ రాష్ట్రం సహా, ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రజలు దసరా పండగరోజు పాలపిట్టను చూసేందుకు ఎంతో ఉత్సాహం కనబరుస్తారు.

### పాలపిట్టనే ఎందుకు చూస్తారు

దశమి రోజున పాలపిట్టను చూడటం వెనక ఎన్నో కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీరాముడు లంకకు వెళ్లే సమయంలో ఆయనకు ఈ పాలపిట్ట ఎదురవుతుంది, దీనిని రాముడు అప్పుడు శుభశకునంగా భావించారని చెప్తారు . అనంతరం రాముడు యుద్ధంలో రావణసంహారం చేసి లంకను జయించే రామాయణ గాథ మనకు తెలిసిందే.

### పాలపిట్ట పరమశివుని ప్రతిరూపం

ఇలా ఒక్కొక్క కథ పాలపిట్ట ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. దీనిని ఆ పరమశివుని ప్రతిరూపంగా భావిస్తారు, భూమి మీదకు వచ్చిన దేవదూతగా భావిస్తారు. దసరా రోజు పాలపిట్ట కనిపించినపుడు దానికి వినమ్రంగా నమస్కరించి ఏదైనా కోరుకుంటే అంతా శుభం జరుగుతుందనే నమ్మకం ఉంది. దీనిని దసరా నాడు పాలపిట్ట దర్శనం ఒక సంప్రదాయంగా వస్తుంది.గోధుమ, నీలివర్ణ మేలవింపుతో చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా కనిపించే ఈ పక్షిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రపక్షిగా గుర్తించి తగిన గౌరవమిచ్చింది. ఒక్క తెలంగాణకే కాక, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, కర్ణాటక, బీహార్ రాష్ట్రాలకు కూడా తమ రాష్ట్రపక్షిగా పాలపిట్టకు గుర్తింపు ఉంది.



### రైతునేస్తం ఈ పక్షి

మైదాన ప్రదేశాలలో, పంట పొలాల్లో, పండ్ల తోటలు, ఉద్యానవనాలలో తిరుగాడే ఈ పక్షి పంటకు పట్టిన తెగుళ్లను, తోటలకు నష్టం చేకూర్చే క్రిమికీటకాలను ఆహారంగా తీసుకుంటుంది. రైతులకు, పంటలకు ఈ పక్షి పరోక్షంగా లాభాన్ని చేకూరుస్తుంది కాబట్టి దీనిని ఎకో ఫ్రెండ్లీ పక్షి, రైతునేస్తంగా కూడా అభివర్ణిస్తారు. అయితే ఇన్ని ప్రాముఖ్యతలు కలిగిన నీలకంఠ పక్షి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కొందరు పంజరాల్లో బంధించి క్యాష్ చేసుకుంటున్నారని ఫిర్యాదులు చేయటంతో ప్రభుత్వాలు స్పందించి వీటిని బంధించడంపై నిషేధం విధించాయి.
చివరగా చెప్పేదేంటంటే పాలపిట్టను స్వేచ్ఛగా ఎగురనిద్దాం, అవి ఎగురుతూ అప్పుడప్పుడు తళుక్కున మెరిసినపుడే చూసే మన కళ్లకు అందం, ఆనందం పాలపిట్ట అనేది ఒక పక్షి, ఇది విజయదశమి రోజున చూడటం శుభసూచకంగా భావిస్తారు. ఈ పక్షులను దేవీ స్వరూపాలుగా నమ్మి, దసరా పండుగనాడు దర్శించుకోవడం తెలుగు సంప్రదాయం.

### పాలపిట్ట ప్రాముఖ్యత:

దసరా పండుగ: విజయదశమి రోజున పాలపిట్టను చూడటం చాలా శుభప్రదంగా భావిస్తారు.
శకున శాస్త్రం: కొందరు పాలపిట్టను చూస్తే శుభ శకునం అని నమ్ముతారు.
దేవీ స్వరూపం: పశుపక్ష్యాదులను దైవ స్వరూపాలుగా భావించి పూజించడం భారతీయ సంప్రదాయంలో భాగం. పాలపిట్టను దేవీ స్వరూపంగా కొందరు నమ్ముతారు.

### మరొక కథ



బ్రాహ్మణ సంహారం పాపం అని మన హిందూ పురాణాల్లో పేర్కొన్నారు. రావణుడు బ్రాహ్మణుడే కాక శివునికి మహాభక్తుడు కూడా. శ్రీరాముడు రావణుడిని సంహరించినప్పుడు, ఆయనకు బ్రాహ్మణ హత్య పాపం అంటుకుంటుంది. దీంతో ఈ పాపాన్ని పోగొట్టుకోవడానికి శ్రీరాముడు తన అనుజుడు లక్ష్మణుడితో కలిసి ముల్లోకాలను ఏలే శివుడ్ని పూజిస్తారు. ఈ సమయంలో శివుడు నీలకంఠ పక్షిగా భూమిపైకి వచ్చి, శ్రీరాముడ్ని రాముడ్ని పాప విముక్తిడిని చేశాడు అనే కథ ప్రచారంలో ఉంది.పాండవులు వనవాసం ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా వారికి పాలపిట్ట ఎదురుపడిందట. ఆ రోజు విజయదశమి కావడం, అప్పట్నించీ పాండవులకు అన్నీ విజయాలే కలిగాయని చెప్తారు.

# అక్టోబర్ 16 వ తేది జిల్లాకు ప్రధానమంత్రి రాక

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 1)**
అక్టోబర్ 16న భారత ప్రధానమంత్రి నరేంద్రమోది ఉమ్మడి కర్నూలు జిల్లా రాక సంధర్బంగా బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.కర్నూల్, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారని, మొదటగా నంద్యాల జిల్లా శ్రీశైలం లో మల్లన్న దర్శనం , కర్నూల్ పట్టణంలో జీఎస్టీ సంస్కరణల పై రోడ్ షో నిర్వహిస్తుండడం పై ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో వాహనాల పార్కింగ్, హెలిపాడ్ ఏర్పాట్లపై ఎపిఎస్పీ 2 వ బెటాలియన్, సిల్వర్ జూబ్లి కళాశాల, గవర్నమెంట్ ఫర్ మెన్ కళాశాల – బి.క్యాంపు, నంద్యాల చెక్ పోస్టు, క్రిష్ణానగర్ హైవే, జోహారాపురం రోడ్డు , కర్నూలు పాతబస్తీ లలో కలియ తిరిగి జిల్లా ఎస్పీ పరిశీలించారు.జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు , సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణమోహన్ కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, విక్రమసింహా, శేషయ్య, నాగరాజారావు, మన్సురుద్దీన్ , శ్రీధర్ , ఆర్ ఐలు జావేద్, నారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

# సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన





**చౌడేపల్లి అక్టోబర్ 01 రిపబ్లిక్ న్యూస్**
మండల పరిషత్ కార్యాలయం మండలంలోని రైతు సేవా కేంద్రాలలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పథకంలో భాగంగా ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్ పరికరాలు, పాలక్యాన్లు మొదలైన రైతులకు ఉపయోగపడే వస్తువులపై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతం కు ప్రభుత్వం తగ్గించినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, వెటర్నరీ డాక్టర్ దినేష్ ఏఈఓ శివ శంకర్ పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com